



వ్యవస్థాపకులు
**శ్రీ బి.ఎన్.శాస్త్రి**

# మూసీ

సాహిత్య సాంస్కృతిక చారిత్రక

చదివి దాచుకోదగిన ఏకైక తెలుగు మాసపత్రిక

సంపుటి : 28 సంచిక : 2
డిసెంబర్ - 2024
'క్రోధి' మార్గశీర్ష మాసం

ISSN 2457-0796

UGC APPROVED JOURNAL

**సంపాదకులు** (EDITOR)
సాగి కమలాకర శర్మ
SAGI KAMALAKARA SHARMA

**సహ సంపాదకులు** (ASSOCIATE EDITOR)
డా. దత్తయ్య అట్టెం
Dr. DATTAIAH ATTEM

Printed and Published by
**B. MANOHARI**

*Type Setting at :*
**Kavyasree Graphics**
Ph: 934 797 1177

Printed at : Sri Sai Process
Ph. 27563075

విడిప్రతి : 20/-
సంవత్సర చందా : 200/-
శాశ్వత సభ్యత్వం : 2500/-
(పది సంవత్సరాలు మాత్రమే)

చెక్కులు, డి.డి.లు 'మూసీ తెలుగు మాసపత్రిక' (MUSI Telugu Monthly Magazine) పేరుపై మాత్రమే పంపాలి.

వివరాలకు : మేనేజర్, మూసీ మాసపత్రిక, 2-2-1109/బికె - ఎల్ఐజి-10, బతుకమ్మకుంట, బాగ్ అంబర్‌పేట, హైదరాబాద్ - 500 013 .. ఫోన్ : 934 797 1177
email : editormusi@gmail.com992

## ఈ సంచికలో ...

### వ్యాసాలు


సంశ్లిష్ట, సంక్లిష్టాల మధ్య సంయుక్త కవిత ... డా. సుంకర గోపాల్ 7
శ్రీమాన్ సముద్రాల రంగరామానుజాచార్యులు ... ఆచార్య పెన్నా మధుసూదన్ 13
శేషేంద్రశర్మ వ్యాస సౌరభం ... డా. జొన్నలగడ్డ భారతి 17
భగవద్గీత - ఒక అధ్యయనం ... డా. వీపూరి వేంకటేశ్వర్లు 22
తిరుమలలో క్షేత్రయ్య... ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి 25
దళిత సంచార కులాలు : జీవితం - కళలు ... డా. గోపని చంద్రయ్య 29
గంగు కిషన్‌ప్రసాద్ కవిత్వ, విమర్శ ప్రస్థానం ... కొడుపుగంటి సంతోష్ 35
నృత్త రత్నావళి - సంగ్రహ పరిచయం ... డా. కె. రత్నశ్రీ 39
నీతి శాస్త్రము - తాళపత్ర గ్రంథము... డా. గంద్ర లక్ష్మణరావు 41
ప్రజా చైతన్య దిశగా సాహిత్య సంస్థలు ... డా. ఎన్. రజని 43
మహాభారతం ధర్మప్రశ్నలు - భీష్మ సమాధానాలు-10 ... డా. అట్టెం దత్తయ్య 51
శ్రీచరణ శరణాగతి - రావికంటి కవిత్వానుశీలన ... డా. జి. శ్రీనివాసరావు 54

### సమీక్షలు

'అవని' తత్త్వ ఆకళింపే జీవితం ... డా. ఎం. విప్లవకుమార్ 58
స్వీకృతి... 61

### కవితలు

కష్టము ... ఆల్వాల లక్ష్మణ మూర్తి - 5; తుకారాం అభంగం ... డా. మంత్రి శ్రీనివాస్ - 6; వేధ - ఖర్మం ... డా. వొజ్జల శరత్‌బాబు - 12; చలికి వణుకుతున్న చంద్రుడు ... డా. అంజనాశ్రీ - 24; అంతర్యామి ... మల్యాల మనోహర రావు - 40; రాజకీయం ... ఎస్. ఆర్. పృథ్వి - 50; నానీల కమ్మలు ... డా. మడత భాస్కర్ - 60; ఏమో! ఎట్లుంటదో! ... కందుకూరి అంజయ్య - 62.



**ఈ పత్రికలోని వ్యాసాలు, కథలు, కవితలు, అభిప్రాయాలు ఆ యా రచయితల సొంతమే కాని పత్రికకు ఆ అభిప్రాయాలతో ఎటువంటి సంబంధం లేదు.**

*Printed, Published and Owned by :*
**B. MANOHARI,** 2-2-1109/BK-LIG-10, Bathukamma Kunta, Bagh Amberpet, Hyderabad - 500 013. Telangana.
*Office :* 2-2-1109/BK-LIG 10, Bathukammakunta, Bagh Amberpet, Hyderabad -13.
*Printed at* Sri Sai Process, 3-4-612/1, Narayanguda, Hyderabad - 500 029. Telangana.
*Editor :* **Dr. Sagi Kamalakara Sharma.** **RNI No. 37723/80**

ISSN 2457-0796 UGC CARE List Approved Journal
మూసీ మాసపత్రిక సంపుటి -28 : సంచిక - 2 (51) హైదరాబాద్ డిసెంబర్ : 2024

# మహాభారతం: 'ధర్మ' ప్రశ్నలు – 'భీష్మ' సమాధానాలు-10

**డా. అట్టెం దత్తయ్య** , సహాయాచార్యులు, ఎస్వీ కళాశాల, ఢిల్లీ విశ్వవిద్యాలయం. ఫోన్ : 9494715445

**"ఆచార పరుఁడె యుత్తముఁ / డాచారములేనివాఁడె యధముఁడు ..."** అని కేతన విజ్ఞానేశ్వరీయంలో ఉంది. ఎటువంటి వారికైనా, ఎంతటి వారికైనా ఆచారాలుంటాయి. ఆ ఆచారాలను పాటించని వారు అధములవుతారు. కారణం, ఆచారమే ప్రతి మనిషికి ఆ పరిసరాలను, ప్రకృతిని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఆచారమంటే ఏమిటో కాదు **"అనుష్ఠానము, ఆచరణము. సంప్రదాయము, గురువులు పెద్దలు మొదలగువారినుండి పరంపరగా వచ్చువాడుక. నడత, ప్రవర్తనము"** అని సూర్యరాయాంధ్ర నిఘంటువు (సం.1, పు.366) తెలియజేస్తుంది. ఎలాంటి వృత్తిని నిర్వర్తిస్తున్నప్పటికీ ఆచారాన్ని పాటించడం వల్ల ఎంతటి కీర్తివంతుడైనాడో తెలియజేసే ఒక కథను గురించి చదువుకుందాం.

**2.** ప్రశ్న: **'ఉత్తమమైన ఆచారం ఎట్లాంటిదో నాకు తెలియ జెప్పుము' (శాంతి.5.221) అని అడిగాడు.**

దీనికి **'జాజలి – తులాధారు సంవాదా'**న్ని భీష్ముడు సమాధానంగా చెప్పాడు. **'జాజలి అనే ముని తపస్సు చేస్తూ ఉండేవాడు. పిచ్చుకలు అతడి తలపై గూడు కట్టుకున్నాయి. అందులో గుడ్లు పెట్టాయి. వాటినుండి పిల్లలు పుట్టాయి. పెద్ద పిచ్చుకలు, వాటి పిల్లలూ కలిసి ఆహారం కోసం పోతూ వస్తూ ఆ గూటిలో నివసిస్తున్నాయి. ఆ జాజలి వాటిని దయతో చూసేవాడు. తరిమేవాడు కాదు. తన నియమానికి తానే మెచ్చుకొని 'ఇంతటి ధర్మనిష్ఠ ఎక్కడైనా ఉంటుందా?'** అని అనుకొన్నాడు. అపుడు ఆకాశవాణి **'మహాధర్మాత్ముడైన తులాధారుడు ఈ విధంగా ఎప్పుడూ మాట్లాడడు. నిన్ను నీవు గొప్పగా మెచ్చుకొంటూ మాట్లాడటం ఎందుకు?'** అని అతడిని ఆక్షేపిస్తూ పలికింది.

అది విని జాజలి ఆశ్చర్యం పొందాడు. ఆ తులాధారుడిని చూడాలనుకొన్నాడు. ఇంతలో **'అతడు కాశిలో ఉంటాడు'** అంది ఆకాశవాణి. ఆ ముని మాత్సర్యంతో కాశికి వెళ్ళాడు. అక్కడ వ్యాపారంలో మునిగి ఉన్న తులాధారుడిని చూసాడు. తులాధారుడు అతడికి తగిన సత్కారం చేసి ఇట్లన్నాడు.

**"అయ్యా! పిచ్చుకలు నీ తలమీద గూడు పెట్టాయి. అవి వాటి పిల్లలతో కలిసి సుఖంగా జీవిస్తున్నాయి. అయినా ఏ మాత్రం మనోవికారం లేకుండా ఎట్లా తపస్సు చేస్తున్నారు? మీరు నిజంగా నీవు మెచ్చుకోదగినవారు'** అన్నాడు. అది విని జాజలి అతడి జ్ఞానానికి ఆశ్చర్యపడ్డాడు. అతనికెలా తెలిసిందని ప్రశ్నించాడు.

అప్పుడు తులాధారుడు **'నేను వ్యాపార వృత్తిలో కొనడంలోనూ, అమ్మడంలోనూ మోసం చెయ్యను. తగినంత లాభాన్నే పొందుతాను. లాభనష్టాలను ఒకే విధంగా చూస్తాను. నా చిత్తం మట్టిపెళ్ళను, బంగారాన్నీ సమంగానే చూస్తుంది. నాకు నిందాస్తుతులు సమానం.**



**హింసా, ఆత్మ ప్రశంసా నా మనస్సులో లేవు. అన్ని ప్రాణులపట్ల దయగలిగి ఉంటాను. అభయదక్షిణతో సత్యయజ్ఞం చేస్తాను. మితిమీరిన సుఖాలనూ, కీర్తినీ కోరను. ఎవరికి ఎట్లాంటి ఉపకారం చేసిన సరే 'ఇంత చేశాను' అనుకోను. నాకు ఎప్పుడూ మమకారం లేదు. దేనిమీద నేను రాగద్వేషాలు కలిగి ఉండను. ఈ లోకాన్నంతటినీ చిత్రంలో బొమ్మను చూచినట్లే చూస్తాను. అందువల్ల నా మనస్సు కలువరేకును నీరంటనట్లే దేనినీ అంటుకొనకుండా నిస్సంగస్థితిలో ఉంటుంది'** అన్నాడు.

అప్పుడు జాజలి **'నీవు ఇప్పుడు పేర్కొన్న కర్మలలో తపస్సులు, యజ్ఞాలు ధర్మకార్యాలని చెప్పలేదు. వేదశాస్త్రాలలో చెప్పారు కదా! అట్లాంటప్పుడు నీవెందుకు ఆ కార్యాలను పేర్కొనలేదు?'** అన్నాడు.

**'అహంకారం, కోరిక వీటితో కూడిన తపస్సు, ఫలం మీది కోరికతో చేసే యజ్ఞం ప్రయోజనకారులు కావు. వాటివల్ల పదేపదే చావు పుట్టుకలు తప్పవు. అందువల్ల అవి చేటే కాని మేలు కావు. ఎప్పుడూ తృప్తిగా వుండి, సత్యయజ్ఞం చేసేవాణ్ణి చూసి దేవతలు తృప్తిపడతారు. దేవతలు తృప్తిపడితే బ్రహ్మానందం కలుగుతుంది'** అన్నాడు తులాధారుడు.

**"నీవు కర్మ వదలకుండా ఉండటానికి కారణమేమి?"** అన్నాడు జాజలి.

ధర్మం తప్పకుండా, సంసారం మీద మోహం లేకుండా కర్మలు చేసే పుణ్యాత్ములు కర్మలు చెయ్యనట్టే సిద్ధిపొందుతారు. బురదలేని పవిత్రమైన ఆత్మతీర్థం తెలుసుకున్న వాడికి ప్రతీపర్వతమూ పుణ్యపర్వతమే. ప్రతీనదీ పుణ్యనదే. ఏదో కారణంవల్ల ఆరంభించిందైనా కర్మ ప్రారబ్ధకర్మలాగే ఉత్తమగతికి కారణమవుతుంది. విన్నావా? నేను చెప్పిన ఈ నీతి సరైందో కాదో పెద్దవాళ్ళదగ్గర అడిగి సందేహం తీర్చుకుందామా? ఆ పని మనమే చేసుకోవచ్చు. నీవు తండ్రిలాగా పెంచిన పిచ్చుకలు మచ్చికపడి నీ తలమీద నేరుగా ఆకాశంలో